న్యూ అపొస్తలిక్ చర్చ్
ఇండియా

# కృతజ్ఞతార్పణ 2025

*''మరియు మాట చేత గాని క్రియ చేత గాని, మీ రేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి.''* (కొలొస్సయులకు 3:17)

ప్రియమైన సహోదర మరియు సహోదరీలారా,

మన చర్చ్ యొక్క కృతజ్ఞతార్పణ కొన్ని నెలలలో సమీపమగుచున్నది. గతములో తరచుగా, ఈ క్రింది ప్రశ్న తలెత్తుచున్నది: మన కృతజ్ఞతార్పణ దినము కొరకు మనము ఎప్పుడు ముందుగా సిద్ధపడవలెను? సమాధానమేమనగా ''ఇప్పుడు ఈ రోజు!'' కృతజ్ఞతార్పణ కొరకు మనము నిరంతరము సిద్ధపడుచుండవలెను, సంవత్సరము పొడుగునా మరియు ప్రతి దినము.

దేవునికి మనము మన కృతజ్ఞత చూపించుట ఎంతో గొప్ప అవకాశమైయున్నది. ఈ సంవత్సరమునకు మన ఉద్దేశ్యము ఏమనగా ''మంచి చేయుటకు'' తగిన సమయమును ఎంచుకొనుట ద్వారా దేవునికి కృతజ్ఞత చెల్లించు విషయములో అనేక విధము అవకాశముల కొరకు వివరణాత్మకమైన సూచనలు ఇచ్చుచున్నది. మనము యేసుక్రీస్తు నామమున మాట్లాడుచు మరియు ఆ ప్రకారముగా ప్రవర్తించినప్పుడు, ఆయన స్వభావమును మనము బయలుపరచి మరియు ఆయనతో మన సంబంధమును తెలియజేయుచున్నాము. మంచి చేయుట అనగా ఆయన చిత్తముకై ఎదురుచూచుట అని అర్థము, క్రీస్తును మాదిరిగా పెట్టుకొని మరియు సువార్తకు అంటుకట్టుకొనియుండుట.

యేసుక్రీస్తు నామమున పనిచేయుట అనగా ఆయనను సేవించుట, మన ప్రేమను తెలియజేయుట, మన నమ్మకము ద్వారా ఆయనకు చెందిన వారమని తెలియజేయుట. ఇతరుల యెడల మన దయ, మనము ఇతరులను క్షమించుటకు ఇష్టపడి మరియు ఏకత్వమునకు మనవంతు పూర్తి చేయుట మరియు దేవునికి మన కృతజ్ఞత చెల్లించి చర్చ్ యొక్క అభివృద్ధికి తోడ్పడుట.

దేవుని యొక్క ఔన్నత్యము మనపై చూపబడిన ప్రభావము మరియు మనకివ్వబడిన కృప మనము చెల్లించు కృతజ్ఞతవైపు నడిపించుచున్నది. ఆయన ఇచ్చిన బహుమానములను మరియు దీవెనలను, మన జీవితములోని అన్ని వాస్తవములను ఆత్మీయమైన మరియు స్వాభావికమైన వాటి అన్నింటిని మనము అంగీకరించు చున్నాము. మన ప్రార్థన ద్వారా మనము హాజరగు డివైన్ సర్వీసుల నందు, మరియు మన కానుకలు, ఆయనను మరియు మన పొరుగు వానిని సేవించుట ద్వారా మనము మన కృతజ్ఞతను తెలియజేయుచున్నాము.

యేసుక్రీస్తు యొక్క రాకడ మీద మన దృష్టి నిలిపి ఉంచుదుము, దేవుడు ఈ భవిష్యత్తును మన కొరకు భద్రపరచి ఉంచెను! ఈ దినమునందు మన స్తుతి మరియు కృతజ్ఞత యోగ్యమైయున్నవి, రేపటి కొరకు మరియు భవిష్యత్తునకు.

ఆదివారము అక్టోబరు 5, 2025 మన చర్చ్ యొక్క కృతజ్ఞతార్పణ దినమైయున్నది, నూతన అపొస్తులుల సంఘ క్రైస్తవులుగా ఇది మనకు ప్రత్యేకమైన ప్రాముఖ్యతను సంతరించుకొని యున్నది. కేవలము సాంప్రదాయముగా కాక మరి ఎక్కువైయున్నది, కృతజ్ఞత కలిగియుండు బోధనయైయున్నది, కృతజ్ఞతవైపు మన హృదయమును స్పందించుటకు అవకాశమైయున్నది, మరియు దేవుని యెడల మరియు మన చర్చ్ యెడల చూపించు ప్రేమయైయున్నది. ప్రతి బిడ్డ, మరియు మన యౌవనస్థులందరు, మన సేవకులందరు వారి కుటుంబములతోను మరియు మన సభ్యులందరూ సిద్ధపరచబడిన ఆశీర్వాదములను మరియు కృతజ్ఞతాపూర్వకముగా వారు చెల్లించు కానుకల ద్వారా ఆనందమును పొందవలెనని కోరుచున్నాను.

కెనడా జిల్లాలోని అపొస్తులులందరితో కలిసి, మీకు, మీ కుటుంబములకు మరియు సంఘములకు ఒక దీవెనకరమైన కృతజ్ఞతార్పణ అనుభవించుదురు గాక.

నమ్మకమైన

మార్కు వోల్

# వ్యక్తిగతమైన కృతజ్ఞతకు సంబంధించిన వివరణ

ప్రియమైన సహోదర మరియు సహోదరీలారా,

గత 25 సంవత్సరములుగా  అపొస్తులులుగా మరియు సేవకులుగా మీకు మరియు మీరు మాపై చూపిన ప్రేమ, సహకారము, ఓర్పు, క్షమాపణ మరియు స్నేహము విషయములో మా వ్యక్తిగతమైన కృతజ్ఞతలు చెల్లించుటకు ఈ అవకాశమును వినియోగించుకొనుచున్నాము. యవ్వన కాలము నుండి కల్పితం కాని మా బంధాలను మేము ఇద్దరం ఎంతో మెచ్చుకొనుచున్నాము.

అక్టోబరు 19 2025 ఆదివారం నాడు, మన ముఖ్య అపొస్తులు ష్నైడర్ గారు మార్గరెట్ ఎవెన్యూలో డివైన్ సర్వీస్ జరుపనైయున్నారు, అచ్చట కెనడా చర్చి 100వ వార్షికోత్సవమును జరుపుకొనుచున్నాము, మేము ఇద్దరము ఆరోజున పదవీ విరమణ చేయుచున్నాము, మరియు అపొస్తులు మార్టిగ్ కెనడా డిస్ట్రిక్ చర్చ్‌కి డిస్ట్రిక్ అపొస్తులుగా నియమించబడెదరు.

దేవుని సేవలో 50 కన్నా ఎక్కువ సంవత్సరములు సేవచేయడం మాకు ఇవ్వబడిన విశేష అధికారం మరియు సంతోషమైయున్నది. ఇక్కడే కాకుండా విదేశాలలో ఉన్న అనేక ఆదివారపు బడి పిల్లలు, యౌవనస్థులు, వృద్ధులు, మరియు సంఘాలతో మేము గడిపిన సమయాలు మా శేష జీవితమంతా మా ఆత్మలో నిలిచిపోయే అనుభవాలను ఇచ్చాయి. మేము అనుభవించిన అనేక భావాలను వ్యక్తీకరించడం చాలా కష్టం. ఏది ఏమైనా, సర్వోన్నతుడైన దేవుని ప్రేమ, కృప మరియు ఆశీర్వాదముకు కృతజ్ఞత, ఇదే మాకు కలిగిన ప్రధాన భావన.

కృతజ్ఞతతో, అపొస్తులు మార్టిగ్ నాయకత్వములో దేవుని పని యొక్క భవిష్యత్తు కోసం మేము ఎదురుచూస్తున్నాము. మా ప్రార్థనలు మరియు సహకారము ఆయనతో మరియు మా సంఘములను, సభ్యులను నిరంతరం భద్రపరచుచున్న మా సేవకులతో ఉంటాయి. మన త్రియేక దేవుని యొక్క అత్యున్నత ఆశీర్వాదం వారికి ఉండాలని మేము కోరుకుంటున్నాము.

సంవత్సరాలుగా దేవుని పనిలో అనేక మార్పులను మేము చూచి యున్నాము. సంఘాలు విలీనం కావడాన్ని, స్థిరపరచబడటాన్ని మేము కలిసి అనుభవించాము, ఇది సంఘ జీవితాన్ని మరింత శక్తివంతం చేయడానికి, మరియు ప్రధానంగా ఎక్కువ మందిని ఒక చోట చేర్చడానికి సహాయపడింది. మన ప్రధాన నగరాలలో చాలా వరకు భూమి కొనుగోలు చేయబడింది, మరియు / లేదా కొత్త చర్చిలు నిర్మించబడ్డాయి. నేటి అవసరములకు తగినట్టుగా మన సహోదరులు మరియు సహోదరీలకు అందుబాటులో ఒక ఉపయోగకరమైన భవనం ఉన్నందుకు మేము కృతజ్ఞులము. మన చర్చి పరిపాలన మరియు విదేశీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం భవిష్యత్తు కోసం ఒక మంచి మార్గం కొనసాగుతుంది. మన పిల్లల బోధనా సాధనముల అభివృద్ధిని మరియు శిక్షణపై పెరిగిన దృష్టిని చూడటం మాకు ఆనందంగా ఉంది. దేవుని కృపవలన, మా పూర్వీకుల పెట్టుబడుల మీద ఆయన ఆశీర్వాదం మేము అనుభవించాము, ఇది భవిష్యత్తు కోసం ఒక బలమైన పునాధిని నిర్మించింది.

దేవుని యొక్క పని సదా మార్పు చెందుతూ ఉండే ఒక పరిణామ క్రమము, అది తప్పని సరి. మనము ఉన్న చోటనే నిలిచి యుండక మరియు క్రీస్తు స్వరూపములోనికి మనము మార్చబడునట్లుగా మన విశ్వాసం అభివృద్ధి చెందవలెను. క్రీస్తు మాటలను మాత్రమే మనము పునరుద్ఘాటించగలం:    *“అటువలె మీరును మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత – మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడనెను.” (లూకా 17:10).*

మరొకసారి మీ ప్రేమకు మరియు విశ్వాసానికి ధన్యవాదములు. మేము వృద్ధుల క్రమములో కూర్చొని ఉండగా సంఘములో మిమ్ములను కలుసుకొనుటకు ఎదురుచూచుచున్నాము.

నమ్మకమైన

మార్కు వోల్ మరియు ఫ్రాంక్ జూర్